సూర్య
www.suryaa.com
రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్
ఆదివారం 2 జూన్ 2024
పేజీలు : 10

# విద్యుత్ కాంతులతో ముస్తాబైన కలెక్టరేట్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 01)ః నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వికారాబాద్‌లోని కలెక్టరేట్ విద్యుత్ కాంతులతో మెరిసిపోతుంది. రంగురంగుల విద్యుత్ కాంతులతో కలెక్టరేట్ చూడచక్కగా కనిపిస్తుంది. రాత్రి వేళలో రంగుల విద్యుత్‌కాంతుల అమర్చడంతో కలెక్టరేట్ ఎంతో సుందరంగా కనిపిస్తుంది. నేడు రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది.



# కౌంటింగ్ పనులు సక్రమంగా నిర్వహించాలి





## ★ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం పోట్రూ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 01)ః కౌంటింగ్ పనులను పూర్తి ఏకాగ్రత్తతో నిర్వర్తించాలని మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు గౌతం పోట్రూ కౌంటింగ్ సిబ్బందికి సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జూన్ 4న, జరుగనున్న పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు పై ఏ ఆర్ ఓ, కౌంటింగ్ సూపర్ వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్స్‌లకు శిక్షణా కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ... మల్కాజిగిరి నియోజకవర్గ పరిధి లో ఏడు సెగ్మెంట్లలో పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుకు 20 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఓట్ల లెక్కింపు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈవియం ఓట్ల లెక్కింపు కంటే ముందు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభించాలన్నారు. ఉదయం 8 గంటల నుండి పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ప్రక్రియ కొనసాగించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కవర్ ఓపెన్ చేసి, డిక్లరేషన్, వాలిడిటీ, ఇన్ వాలిడ్ ఓట్లను వేరు చేసి జాగ్రత్తగా దృవీకరించుకొని బండల్స్ చేసి లెక్కింపు కు సిద్ధంగా ఉంచాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో ఎక్కడ కూడా పొరపాటు లేకుండా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియ ఎలాంటి జాప్యం లేకుండా సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ శ్యామ్ ప్రకాష్, జిల్లా శిక్షణా నోడల్ అధికారి కేశు రామ్, డిస్ట్రిక్ట్ లెవెల్ మాస్టర్స్ ట్రైనర్ తిరుమలేశు, గోపాల్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎర్రకుంటను అభివృద్ధి చేస్తాం

## డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 01) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ ఎర్రకుంట చెరువును పునరుద్ధరించి సుందరీకరిస్తామని కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని ఎర్రకుంట చెరువును పూడికతీత తీశారు. ఈ మేరకు డిప్యూటీ మేయర్ కార్పొరేటర్ చంద్రశేఖర్‌తో కలిసి పూడిక తీత పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎర్రకుంట చెరువును అన్ని విధాలా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ మేరకు అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని పని చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చంద్రశేఖర్, టింకురెడ్డి, డీఈ యాదయ్య, ఏఈ రాజు, నాయకులు సందీప్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవ శుభాకాంక్షలు



బాలాపూర్ మేజర్ న్యూస్ ( జూన్ 01): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సాహాల భాగంగా అమరవీరులకు క్యాండిల్ తో ర్యాలీ. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జిల్లేలగూడ అంబేద్కర్ విగ్రహం నుండి అమరవీరుల స్తూపం (చందన చెరువు) వద్దకు క్యాండిల్ ర్యాలీ కార్యక్రమం మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం మీర్పేట్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ ఎం దుర్గా దీప్లాల్ చౌహన్,, పలువురు కార్పొరేటర్లు, కాంటేస్తేడ్ కార్పొరేటర్లు, కో–ఆప్షన్ సభ్యులు, బి.ఆర్.యస్ పార్టీ ముఖ్య నాయకులు, నాయకులు, ఉద్యమకారులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్లు, సీపీ



## –కౌంటింగ్ కేంద్రం వద్ద భారీ బందోబస్తు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(జూన్ 1) ః చేవెళ్ల మండలం బండారు శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలోని చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, వికారాబాద్ జిల్లా శశాంక, వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, సీపీ అవినాష్ మహంతిలు పరిశీలించారు. చేవెళ్ల పార్లమెంట్‌పరిధిలోని 7నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్లపై పలు సూచనలు, సలహాలు అధికారులకు అందించారు. ఈవీఎం మిషన్‌లు ఏజెంట్లకు స్పష్టంగా కనిపించేలా చూడాలన్నారు. ఎలాంటి తప్పులు దొర్లకుండా ఏర్పాట్లు పకడ్బందీగా, పారదర్శకంగా చేయాలని ఆదేశించారు.

కౌంటింగ్ కేంద్రం వద్ద భారీ బందోబస్తు

జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహించనుండటంతో కౌంటింగ్ నిర్వహించే బండారు శ్రీనివాస్ ఇంజనీరింగ్ కళాశాల దగ్గర పోలీసుల మూడెంచల భద్రతను ఏర్పాటు చేశారు. ఇప్పటికే స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద కేంద్ర



బలగాల నిఘా ఉండగా ఫలితాల లెక్కింపు సందర్భంగా పొరపాట్లకు తావివ్వకుండా పోలీసుశాఖ పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసింది. కేంద్ర బలగాలతో పాటు సైబరాబాద్ పోలీస్‌శాఖ బందోబస్తు చేపట్టారు. ఫలితాలు వెలువడిన తర్వాత ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు భారీ బందోబస్తును ఏర్పాటు చేపట్టినట్లు, కేంద్రాలకు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లాకుండా తనిఖీలు చేసిన తర్వాతనే అనుమతిస్తామని సీపీ అవినాష్ మహంతి తెలిపారు.

## భక్తిభావాలు సమాజంలో శాంతికి దోహదం చేస్తాయి : ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 01): భక్తిభావాలు, దైవ చింతనలు సమాజంలో శాంతికి దోహదం చేస్తాయని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు సాగుతూ సమాజశాంతికి తోడ్పాటునివ్వాలని ఆయన కోరారు. మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి శనివారం తాజా మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి, స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ జయంతి కార్యక్రమంలో ఏఎమ్‌సి మాజీ చైర్మన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం హనుమాన్ చాలిసా పారాయణంలో పాల్గొన్నారు. అనంతరం మండల పరిధిలోని కలకొండ గ్రామంలో తాజా మాజీ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, స్థానికుల ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులనుద్దేశించి మాట్లాడుతూ ఉరుకులు, పరుగులతో కూడిన మానవ జీవితంలో ఆధ్యాత్మిక, దైవ చింతనలు మానసిక ప్రశాంతతనిస్తాయని తెలిపారు. కొల్కులపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుమ్మడవెల్లి జంగయ్య, మసున ధనయ్య, మేరావత్ రమేష్‌నాయక్, జెనిగెల దుర్గాప్రసాద్ యాదవ్, భక్తులు పాల్గొన్నారు.

## బీజేఎంసీ భవానీకాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డికి వినతి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 01) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఎనిమిదవ వార్డు భవానీకాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ భూపాల్‌గౌడ్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు భవానీకాలనీ అసోసియేషన్ సభ్యులతో కార్పొరేటర్ డిప్యూటీ మేయర్‌ను కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్‌కు సమస్యలను వివరించారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్‌లోని ప్రతి డివిజన్‌ను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అందరికీ మౌలిక సదుపాయాలను కల్పించడమే ప్రధాన ఎజెండాగా పని చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చంద్రశేఖర్, టింకురెడ్డి, ప్రశాంత్‌నాయక్, నాయకులు సందీప్ ముదిరాజ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 01): మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండలంలోని కలకొండ, కొల్కులపల్లి, ఆర్కపల్లి తదితర గ్రామాలలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాడ్గుల మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయాన్ని టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, జడ్‌పి వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కాట్ల యాదయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, మాజీ ఎంపిటిసి ముదెంటి దేవయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు ముద్దం రాములుగౌడ్, మసున విష్ణునేత, సామల నిరంజన్‌గౌడ్, కోనాపురం రాజు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పోలిశెట్టి సురేష్‌గుప్త, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు మారెపల్లి శివగౌడ్ తదితరులు సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా కలకొండ, కొల్కులపల్లి, ఆర్కపల్లి తదితర గ్రామాలలో ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచ్‌లు గొర్రె రవీందర్‌రెడ్డి, భట్టు అనురాధకిషన్‌రెడ్డి, ఏర్పుల జంగయ్య, స్థానికుల ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## భవానీ కాలనీ సమస్య పరిష్కారానికి చొరవ : మేయర్ ప్రతినిధి ప్రేమ్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 01) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఎనిమిదవ వార్డు భవానీ కాలనీ నుంచి మాపెల్ టౌన్‌కు వెళ్లే ప్రధాన డ్రైనేజీ పైపు లీకేజీ సమస్య పరిష్కారానికి చొరవ చూపుతామని కార్పోరేషన్ మేయర్ ప్రతినిధి ప్రేమ్‌గౌడ్ స్పష్టం చేశారు. శనివారం కాలనీవాసులు స్థానిక కార్పొరేటర్ భూపాల్ గౌడ్‌తో కలిసి ప్రేమ్‌గౌడ్‌కు సమస్యను వివరించారు. ఈ మేరకు ప్రేమ్‌గౌడ్ వారి సమస్యలను సావదానంగా విన్నారు. ఈ సందర్భంగా ప్రేమ్‌గౌడ్ మాట్లాడుతూ.. స్థానికంగా నెలకొన్న సమస్యను దశలవారిగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మేరకు మేయర్‌ను సంప్రదించడంతో పాటు ఏఈ, డీఈలను కలిసి సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# రంజిత్ రెడ్డి గెలుపు కొరకు ప్రత్యేక పూజలు





బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 01): 19వ డివిజన్ కార్పొరేటర్ బైగళ్ల బాలమణి తోపాటు కాంగ్రెస్ పలువురు నాయకులతో కలిసి శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు కొరకు ప్రత్యేక పూజలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ లో అతి పురాతన శ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం 19వ డివిజన్ కార్పొరేటర్ బైగళ్ల బాలమణి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... చేవెళ్ల ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవడం ఖాయమని అంటూ ఆ దేవదేవ కృపా కటాక్షం ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ కార్పొరేటర్ అక్కి మాధవి, 43వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల రామచందర్, కోఆప్షన్ సభ్యులు పల్లె జంగయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామిడి గోపాల్ రెడ్డి, చల్లా బాల్ రెడ్డి, సిద్దాల శ్రీశైలం, బైగళ్ల ఓం ప్రకాష్, కాళ్ళ కుమార్, సంతోష్, సిద్దేశ్వర చారి, పరుశురాం, మహిళా నాయకురాలు పద్మ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి జడ్‌పి వైస్ చైర్మన్ ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 01): మాడ్గుల మండలం బ్రాహ్మ ణపల్లి గ్రామానికి చెందిన నాగిల్ల శ్రీను కుమారుడు నాగిల్ల సాయి కుమార్ ఇటీవలే మాడ్గుల శివారులోని ఓ బావిలో ఈతకు వెళ్ళి ప్రమాదవశాత్తు నీటమునిగి మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న నాగర్‌కర్నూల్ జల్లా పరిషత్ వైస్ చైర్మన్, టిపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్ శనివారం టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ మండల కన్వీనర్ సామల నిరంజన్‌గౌడ్, నాయకులు మసున విష్ణునేత తదితరులతో కలిసి మృతుడి కుటుంబీకులను పరామర్శించారు. సాయికుమార్ అకాల మృతిపట్ల సంతాపం తెలుపుతూ మృతుడి కుటుంబీకులను జడ్‌పి వైస్ చైర్మన్ 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారివెంట మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# రాష్ట్ర అథ్లెటిక్స్‌కు మేడ్చల్ జట్టు ఎంపిక



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూన్ 01) : స్పోర్ట్స్ స్కూల్ లో రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా అథ్లెటిక్స్ జట్టును శనివారం ఎంపిక చేశారు. శామీర్‌పేట మండలం తూముకుంట పరిధిలోని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్లో మేడ్చల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అండర్ 8, 10, 12, 14, 16, 18, 20 బాల బాలికలకు అథ్లెటిక్స్ సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించినట్లు మేడ్చల్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కూరపాటి రాజశేఖర్ తెలిపారు. ఈ పోటీలను తెలంగాణ క్రీడా పాఠశాల స్పోర్ట్స్ ఆఫీసర్ రతన్ బోస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజశేఖర మాట్లాడుతూ క్రీడాకారులు ఉత్తమ విద్య తో పాటు శారీరక వ్యాయామంతో ముందుకు సాగాలన్నారు. ఈ నెల 6, 7 తేదీలలో వరంగల్లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికలు నిర్వహించినట్లు ఆయన చెప్పారు. విద్యార్థులు విద్యా, క్రీడ, సాంస్కృతిక కార్యక్రమాలలో ముందుంటూ ప్రతిభ కలిగిన శిక్షణలో ఎదిగి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మేడ్చల్ జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు. ఈ పోటీలలో లాంగ్ జంప్, రన్నింగ్ వంటి పలు ఈవెంట్లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్, వాలంటరీలు దయాల్, శేఖర్, సురేందర్, వరలక్ష్మి, పలక్ గులేరియా, తదితరులు పాల్గొన్నారు.



# విత్తనాల కొనుగోలులో రైతులు జాగ్రత్తలు పాటించాలి

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూన్, 01) :
వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు విత్తనాలు కొనుగోలుపై అవగాహన కల్పించారు. శనివారం శామీర్ పేట మండలం తుర్కపల్లి గ్రామం రైతులకు ఎలాంటి విత్తనాలు కొనుగోలు చేయాలో వ్యవసాయ అధికారి వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ... రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వ్యవసాయ శాఖ నుంచి లైసెన్స్ పొందిన డీలర్స్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. లూజుగా ఉన్న సంచుల్లోంచి విత్తనాలు కొనకూడదని సూచించారు. విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు. విత్తనాలు కొనుగోలు చేసిన రసీదులను, విత్తనాల ప్యాకెట్ ను పంటకాలం పూర్తి అయ్యేవరకు జాగ్రత్తపరచాలని తెలిపారు. గడువు మీరిన విత్తనాలు కొనకూడదని చెప్పారు. విత్తనాలు కొనే ముందు రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. శామీర్ పేట సహకార సంఘంలో వరి ధాన్యం విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.



బిపిటి 5204 సన్న రకం, కే ఎన్ ఎం1638, కేఎన్ఎం118 సన్న రకాలు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి రవి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం





శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూన్ 01) : శ్రీ విష్ణు, శ్రీ శివాలయ దేవస్థానంలో భక్తుల కోలాహలం మధ్య స్వామి వాళ్ళ కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. శనివారం మూడు చింతలపల్లి మండలం ఉద్దమర్రి పరిధిలోని శ్రీ విష్ణు, శ్రీ శివాలయ దేవస్థానం 38వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి, శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వార్ల దివ్య కళ్యాణ మహోత్సవం వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణలతో భక్తుల కోలాహలం మధ్య స్వామివార్ల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపారు. ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివార్ల కళ్యాణం తిలకించారు. కళ్యాణ అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ దాతగా ముందుకు వచ్చి అన్నదానం చేపట్టారు. ఈ కళ్యాణం లో మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, ఏనుగు సుదర్శన్ రెడ్డి, కొంపల్లి మోహన్ రెడ్డి, విక్రం రెడ్డి, మూడు చింతలపల్లి మండల వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల మాజీ ప్రజా, తదితరులు పాల్గొని స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఉమ్మడి మండలం వివిధ పార్టీల నాయకులు, దేవస్థాన ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక, పరిసర ప్రాంతల గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమంలో ఇంటర్మీడియట్ మిగిలిన సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 01)ః కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్లలో ఉన్న తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళాశాల, కుల్కచర్లలో ఇంటర్ మొదటి సంవత్సరమునకు గాను ఎంపీసీలో 36, బైపిసిలో 37 మిగిలిన సీట్లకు 2023-24 సంవత్సరం పదవ తరగతి పాసైన గిరిజన విద్యార్థుల నుండి అడ్మిషన్లు స్వీకరిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ గంగారాం నాయక్ పేర్కొన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దరఖాస్తు చేసుకునే విద్యార్థులు వికారాబాద్ జిల్లాకు చెందిన వారై ఉండాలని అన్నారు. కళాశాలలో చేరేందుకు వచ్చే విద్యార్థులు వర్జినల్ సర్టిఫికెట్స్ తోపాటు జిరాక్స్ సర్టిఫికెట్స్ తో హాజరు కావాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9441125095 ఈ నంబర్ ను సంప్రదించాలన్నారు.



ప్రిన్సిపల్ గంగారామ్ నాయక్



ఘట్కేసర్ మేజర్ న్యూస్(జూన్, 01): హనుమాన్ జయంతి సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని శివారెడ్డిగూడ శ్రీ దండ్లగడ్డ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, హనుమాన్ మాలదారులు, భక్తులకు అన్నదానం చేశారు.





హనుమాన్ జయంతి సందర్భంగా ఘట్కేసర్ బాలాజీ నగర్ లోని గీతా మందిరంలో మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, హనుమాన్ మాలదారులు, భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ తదితరులు ఉన్నారు.
ఘట్కేసర్ మేజర్ న్యూస్(జూన్, 01):



## ఘనంగా హనుమాన్ జన్మదినోత్సవ వేడుకలు



పూజ నిర్వహిస్తున్న గ్రామస్తులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 01)ః హనుమాన్ జన్మదినోత్సవ సందర్భంగా కుల్కచర్ల మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో శనివారం హనుమాన్ దేవాలయంలో గ్రామస్తులు అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ దామోదర్ రెడ్డి, పెద్దలు రాంరెడ్డి, గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి, నరేష్ , జంగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కేశవులు, స్థానికులు శ్రీనివాస్, గోపాల్, మల్లేష్, మహిళలు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే పీడీ యాక్ట్

★మహేశ్వరం ఏసీపీ లక్ష్మీకాంత్ రెడ్డి  ఫర్టిలైజర్ దుకాణాల తనిఖీ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 01): రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే పీడీయాక్ట్ ప్రయోగిస్తామని మహేశ్వరం అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీకాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఫర్టిలైజర్, సీడ్స్, పెస్టిసైడ్ ఆధీకృత దుకాణాలలో వ్యవసాయ, పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. వానాకాలం ప్రారంభమవుతున్న తరుణంలో నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు అరికట్టేందుకు వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు టాస్క్ ఫోర్స్ బృందాలుగా ఏర్పాటు చేసి తనిఖీలు చేపడుతున్నామని ఏసీపీ తెలిపారు. ఈ మేరకు శనివారం మండల కేంద్రంలోని కల్పన సీడ్స్, అంజనీ, శ్రీనివాసా, వినాయక, శ్రీరామ సీడ్స్ , ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ దుఖాలలో ఉన్న ఎరువులు, విత్తనాల నిల్వల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ...నాణ్యమైన విత్తనాలను రైతులకు విక్రయించాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మితే దుకాణదారులపై కేసులు నమోదు చేసి పీడి యాక్ట్ ప్రయోగించడమే కాకుండా, దుకాణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. దుకాణాల ఎదుట విత్తన కంపెనీల వివరాలు, ధరల పట్టికలు ఏర్పాటు చేయాలని, కొనుగోలు దారుల వివరాలు రికార్డులలో నమోదు చేయాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు రశీదు తప్పని సరిగా ఇవ్వాలని, ఎంఆర్‌పీ ధరలకు మాత్రమే విత్తనాలు, ఎరువులు అమ్మాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి వై.లావణ్య మాట్లాడుతూ... మండల కేంద్రంలోని ఎరువులు, విత్తన దుకాణ దారులు ప్రభుత్వ నిబంధనలు పాఠించాలని తెలిపారు. కార్యక్రమంలో సీఐ ఎండి మక్బుల్ జానీ, నయాబ్ తసీల్దార్ తాజుద్దీన్, ఎస్.ఐ సైదులు పాల్గొన్నారు.

## విద్యార్థుల దుస్తులను నాణ్యతతో కుట్టాలి

★ జిల్లా పీడీఆర్డీఏ శ్రీలత



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 01) : మహిళా సాధికారతే లక్ష్యంగా స్వయం సహాయక సంఘాలకు అప్పగించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల దుస్తులను నాణ్యతతో కుట్టాలని జిల్లా పీడీఆర్డీఏ శ్రీలత సూచించారు. శనివారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో కొనసాగుతున్న కుట్టు మిషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల దుస్తులను కుట్టేందుకు పని కల్పించిందని నాణ్యతతో దుస్తులు కుట్టాలని సూచించారు. ప్రభుత్వం ఒక్కో జత దుస్తులు కుట్టేందుకు ఇచ్చిన లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేస్తే రెండో జత దుస్తులు కుట్టేందకు అవకాశం ఉందని అన్నారు. కేంద్రంలో కొనసాగుతున్న దుస్తులు కుట్టు పనిపై జిల్లా పీడీఆర్డీఏ శ్రీలత సంతృప్తి వ్యక్తం చేశారని ఏపీఎం శోభ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీ జైపాల్ రెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్మాలత, వివోఏలు పాల్గొన్నారు.

## హనుమంతుడి బలం, అసమానమైన భక్తి....నిస్వార్థమైన సేవకు ప్రతీక

★ఆంజనేయ జన్మదినోత్సవంలో కేవీఆర్,అందేల





బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 01): శ్రీరాముడి పరమ భక్తుడు హనుమంతుని దివ్య ఆశీర్వాదాలు యావత్ తెలంగాణ ప్రజలందరికీ ఉండాలని, హనుమంతుడి బలం అసమానమైన భక్తి నిస్వార్థమైన సేవకు ప్రతీకగా నిలుస్తుందని కె.వి.ఆర్, అందెల అన్నారు. భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ మహేశ్వరం నియోజకవర్గ మీర్పేట్,బడంగ్పేట్ కార్పొరేషన్ లోని ఆలయాలలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ జన్మదినోత్సవంలో చేవెళ్ల పార్లమెంట్ భారతీ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి తోపాటు నియోజకవర్గ ఇన్చార్జి అందేలా తో కలిసి పలువురు నాయకులు హాజరయ్యారు. ముందుగా మీర్పేట్ 28వ డివిజన్ స్థానిక కార్పొరేట్ ఆధ్వర్యంలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, బడంగ్పేట్ కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బైక్ ర్యాలీని కొండ అందేలా కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, మీర్పేట్ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, కార్పొరేటర్లు గౌరీ శంకర్,జిల్లెల అరుణ ప్రభాకర్ రెడ్డి, మద్ది సబితా రాజశేఖరరెడ్డి, బోధ యాదగిరిరెడ్డి, ధర్మారెడ్డి, రంగనాథ్, పద్మారావు, కృష్ణ, విగ్నేష్, జైనాథ్ రెడ్డి, గణేష్, ప్రవీణ్, గొరిగే మల్లేష్, సహా అన్ని మోర్చాల నాయకులు కార్యకర్తలు, బిజెపి శ్రేణులు యువకులు అభిమానులు తదితరులుపాల్గొన్నారు.

## పట్టణంలో హనుమాన్ జయంతి వేడుకలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 01 )హనుమాన్ జయంతి పురస్కరించుకొని మున్సిపాలిటీ పరిధిలోని మాడుగుల .ఆమనగల్లు ప్రధాన రహదారి పై ఉన్న అంతిరింతిరి కొండ ప్రసానంజనేయ దేవాలయంలో హనుమంతుడికి అభిషేకం, యజ్ఞం .ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు పాల్గొని అంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పి. పరమేశ్ గౌడ్, దుద్దు ఆంజనేయులు యాదవ్, ఉప్పల రాములు, దుద్దు శ్రీశైలం, ఉప్పల రామచంద్రయ్య, , బండ మల్లేష్, రేవలి కృష్ణ, దుద్దు విజయ్ కుమార్, దుద్దు శ్రీశైలం మహిళలు అధిక సంఖ్యలో పూజలు పాల్గొన్నారు.

## వైభవంగా అభయాంజనేయస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం

★ఉత్సవ నిర్వాహకులు, గ్రామస్థుల ఆధ్వర్యంలో హోమం, ప్రత్యేక పూజలు, అభిషేకాలు ★కన్నులపండువగా సీతారాముల కళ్యాణోత్సవం ★ఆలయాన్ని సందర్శించిన టిపిసిసి నేతలు, కాంగ్రెస్ నాయకులు, భక్తులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 01): మాడ్గుల మండలం అందుగుల గ్రామంలో గత యేడాది పునఃనిర్మితమైన అభయాంజనేయస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. ఉత్సవ నిర్వాహకులు, గ్రామస్థుల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, నాగర్‌కర్నూల్ జడ్‌పి వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్, వివిధ పార్టీల నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఆఖండ దీపారాధన, గణపతి పూజ, పుణ్య వాచనం, పంచామృత అభిషేకం, సింధూర లేవనం, అగ్ని ప్రతిష్ట, నవగ్రహ హోమం కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం సీతారాముల కళ్యాణోత్సవాన్ని కన్నులపండువగా జరిపించారు. తదనంతరం మహా మంగళహారతి నిర్వహించి సాయంత్రం గ్రామంలోన ప్రధాన వీధులగుండా స్వామివారి ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు తిరుమల నర్సింహ్మాచారి, సుధీర్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ అందుగుల జయలక్ష్మిరాజు, సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, తాజా ఉపసర్పంచ్ బండ్లపల్లి మధు, మాజీ పాలకవర్గ సభ్యులు, ఆలయ సభ్యులు అందుగుల వెంకటయ్య ప్రజాపతి, దామర్ల వెంకటయ్య ప్రజాపతి, ఊరే కృష్ణయ్య, అందుగుల శ్రీను, ముచ్చర్ల వెంకటయ్య, మారుపాకుల పెంటయ్య, మారుపాకుల రమేష్, దామర్ల శ్రీరాములు, బైకని అంజయ్య, సత్యనారాయణ, మల్లేష్, కొండల్, మహేష్, శ్రీను, బషీరుద్దీన్, జంగ య్య, రవి, సంతోష్ మహిళలు, భక్తులు పాల్గొ న్నారు.



## హనుమాన్ ఆలయ నిర్మాణానికి వైస్ ఎంపిపి రూ.50వేల విరాళం

★జడ్‌పిటిసి దశరథ్ నాయక్ చేతులమీదుగా విరాళం అందజేత



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 01): కడ్తాల్ మండలం గాన్గుమర్లతాండలో నూతనంగా చేపట్టిన హనుమాన్ ఆలయ నిర్మాణానికి వైస్ ఎంపిపి ఆనంద్ 50వేల రూపాయల విరాళం అందజేశారు. ఈ మేరకు శనివారం కడ్తాల్ జడ్‌పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ గ్రామీణాభివృద్ధిశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్ చేతుమీదుగా ఆయన ఆలయ నిర్వాహకులకు విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన వైస్ ఎంపిపిని జడ్‌పిటిసి దశరథ్‌నాయక్ అభినందించి శాలువాలతో సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో శాంతిని కాంక్షించి ప్రతి ఒక్కరూ భక్తిభావాలు, ఆధ్యాత్మిక చింతనలను కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యానాయక్, మాజీ సర్పంచులు హరిచంద్‌నాయక్, నరేందర్‌నాయక్ , మాజీ ఉపసర్పంచ్ శారద పాండు, మాజీ వార్డు సభ్యులు శ్రీను నాయక్, బీమాన్, లక్ష్మణ్ నాయక్ , నాయకులు పాండు నాయక్, సక్రు, అంజి, మహేష్, కోటియా, జగన్, గణేష్ , హరి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలపై రైతులను చైతన్య పర్చాలి

**వ్యవసాయ శాఖ తాండూరు డివిజన్ ఏడీఏ రుద్రమూర్తి**



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (జూన్ 01)ః తాండూరు వ్యవసాయ డివిజన్ పరిధిలోని రైతులు నకిలి విత్తనాలు కొనుగోలు చే యకుండా ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్ డీలర్లు రైతులను చైతన్య పర్చాలని తాండూరు వ్యవసాయ శాఖ ఏడీ ఏ రుద్రమూర్తి పేర్కొన్నారు. శనివారం తాండూరు మండల పరిషత్ కార్యాలయంలో తాండూరు మండల పరిషత్ కార్యాలయంలో తాండూరు మండల ఏఓ రజిత ఆధ్వర్యంలో బషీరాబాద్, యాలాల, పెద్దేముల్, తాండూరు మండలాలకు చెందిన ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్ డీలర్లతో నకిలి విత్తనాల కోను గోలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ రుద్రమూర్తి మాట్లాడుతూ .... గ్రామాల్లో నకిలి విత్తనాలపై ఇప్పటికే వ్యవసాయ విస్తరణ అధికారులతో ఈ నెల 24వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు అవగాహన రైతులకు అవగాహన కల్పించామన్నారు. అయినప్పటికి కొంత మంది రైతులు బషీరాబాద్ మండలంలోని ఏక్మాయి, మంతట్టి, యాలాల పరిధిలోని రాస్నం గ్రామాల్లో నకిలి విత్తనాలు పట్టుబడటం సిగ్గుచేటన్నారు. ఫర్టిలై జర్స్, ఫెస్టిసైడ్ వ్యాపారులు రైతులను చైతన్య పర్చాకపోవడం వలనే ఇలాంటి సంఘటనలు జరుగుతు న్నాయని అన్నారు. రసాయనిక, క్రిమిసంహాకర మందులు అమ్మే వ్యాపారులను రైతులు నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నారని.. వారు రైతులను చైతన్య పర్చాడం వల్లనే రైతుల్లో మార్పు వస్తోందన్నారు. తాండూరు పటణ పరిధిలోని కొందరు వ్యాపారులు గ్రామాలలో నకిలీ విత్తనాలు లూజు విత్తనాలు అమ్ముతున్నట్లు నా దృష్టికి వచ్చిందని ఏ ఈ ఓ లు ఏవోలు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో రజిత, పెదేముల్ ఏవో నసిరుద్దీన్, యాలాల్ ఏవో యాదగిరి, బషీరాబాద్ ఏవో సూర్యప్రకాష్, ఏఈఓలు శ్రీనివాస్, శిరీష తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు విత్తనాలపై అవగాహన సదస్సు

- జుంటుపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి మహేష్



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం.

యాలాల మేజర్ న్యూస్ (జూన్ 01)ః మండల పరిధిలోని జుంటుపల్లి,పగిడిపల్లి అక్కంపల్లి గ్రామంలోని రైతులకు విత్తనాలపై వ్యవసాయ విస్తరణ అధికారి మహేష్ శనివారం రైతులకు నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు విత్తనాలు కొనేటప్పుడు పత్తి, వడ్లు, మొక్కలు, పాకెట్లలో ఉండే విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి రశీదు తీసుకోవాలన్నారు. పంట పూర్తి అయ్యేంత వరకు రశీదును దాచిపెటుకోవాలన్నారు. లూజ్ విత్తనాలు కొని రైతులు మోసపోవద్దని సూచించారు. విత్తనాలు ఎక్కడ కొనుగోలు చేసిన తప్పకుండా రసీదు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలతో కలిసి రైతులకు అవగాహన కల్పించారు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ఉద్దెమర్రిలో అంగరంగ వైభవంగా స్వామి వార్ల కళ్యాణోత్సవం

- పాల్గొన్న ఈటెల రాజేందర్, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, పలువురు నాయకులు
- వాడవాడలో శోభా యాత్రఅన్న దానం నిర్వహించిన నక్కా ప్రభాకర్ గౌడ్



శామీర్ పేట్, మేజర్ న్యూస్ (జూన్ 01)ః శ్రీ విష్ణు, శ్రీ శివాలయ దేవస్థానంలో భక్తుల కోలాహలం మధ్య స్వామి వాళ్ళ కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. శనివారం మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి మండలం ఉద్దెమర్రి పరిధిలోని శ్రీ విష్ణు, శ్రీ శివాలయ దేవస్థానం 38వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా



శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి, శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వార్ల దివ్య కళ్యాణ మహోత్సవం వేద బ్రాహ్మణుల మంత్రోశ్చరణలతో భక్తుల కోలాహలం మధ్య స్వామివార్ల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపారు. ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివార్ల కళ్యాణం తిలకించారు. కళ్యాణ అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ దాతగా ముందుకు వచ్చి అన్నదానం చేపట్టారు. అనంతరం వాడవాడలో శోభాయాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, ఏనుగు సుదర్శన్ రెడ్డి, కొంపల్లి మోహన్ రెడ్డి, విక్రం రెడ్డి, మూడు చింతలపల్లి మండల వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల మాజీ ప్రజా, తదితరులు పాల్గొని స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఉమ్మడి మండలం వివిధ పార్టీల నాయకులు, దేవస్థాన ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక, పరిసర ప్రాంతాల గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో మేకలు మృతి



వికారాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 01)ః విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంలో మేకలు మృతి చెందిన సంఘటన ధారూర్ మండల పరిధిలోని మోమిన్‌కలాన్ గ్రామంలో చోటు చేసుకుంది. పొలాల మద్య విద్యుత్ వైర్లు కిందకి ఉండడంతో స్థానికులు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని పొలం పనులు చేసుకోవాల్సి వస్తుందని స్థానికులు వాపోతున్నారు. శుక్రవారం మోమిన్‌కలాన్ గ్రామానికి చెందిన రఘునందన్‌రెడ్డికి చెందిన మూడు మేకలు కరెంట్‌షాక్ తగిలి మృతి చెందడం జరిగిందన్నారు. మేకల విలువ సుమారు 30 వేల వరకు ఉంటుదని వాపోయారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి రైతులను ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరిచాలని కోరుతున్నారు.

## పార్కు స్థలం కబ్జాకు యత్నిస్తున్న వారిపై
# అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి

- పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



పార్కు స్థలాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, కౌన్సిలర్ చింతల రాజశేఖర్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 01) : పార్కు స్థలం కబ్జాకు యత్నించిన వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆదేశించారు. పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్ శ్రీ వెంకటేశ్వర హౌసింగ్ కాలనీ సర్వే నంబర్ 137, 138లోని 8వేల చదరపు గజాల విస్తీర్ణాన్ని కొంత మంది వ్యక్తులు కబ్జాకు యత్నించడాని చైర్మన్ కొండల్ రెడ్డి తీవ్రంగా ఖండిస్తూ శనివారం స్థలంను స్థానిక కౌన్సిలర్ చింతల రాజశేఖర్‌తో కలసి పరిశీలించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పార్కు స్థలం కబ్జాకు గురికాకుండా గతంలోనే మున్సిపాలిటీ నిధులు 20లక్షలతో ఫెనిసింగ్ వేయడం జరిగిందని గుర్త చేశారు. పార్కు స్థలం కబ్జాకు యత్నిస్తున్న వారు ఎంతటి వారైన ఉపేక్షించకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ
# సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

- పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



వార్డులో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జూన్ 01) : అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సత్వరమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి సూచించారు. పోచారం మున్సిపాలిటీ 3వ వార్డు పరిధిలోని శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి కాలనీలో మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, కమిషనర్ వేమన్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ చింతల రాజశేఖర్‌లతో కలసి శనివారం వార్డులో పర్యటించి ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డులో ప్రధాన నీటి సమస్యను చైర్మన్ దృష్టికి తీసుక వచ్చారు. ఈ మేరకు చైర్మన్ మాట్లాడుతూ కాలనీలో నీటి సమస్యలు పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ నరేష్ కుమార్, మున్సిపాలిటీ సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి
## బీ.విజయ్‌కుమార్, కొడంగల్ తహసీల్దార్



కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 1): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్ కుమార్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉదయం 9 గంటలకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేయనున్నట్లు తెలిపారు. కొడంగల్ మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలి

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్



కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 1): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ కొడంగల్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ తెలిపారు. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కొడంగల్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి నివాసంలో ఉదయం 8:45 గంటలకు జాతీయ జెండాను ఎగరవేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోండి

**ఆమనగల్లు కోర్టు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కాటం స్వరూప**



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జూన్ 01 )జాతీయ లోక్ అదాలత్ లను సద్వినియోగపరచుకోవాలని ఆమనగల్లు కోర్టు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కాటం స్వరూప అన్నారు. ఈనెల 08వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి శనివారం పట్టణంలోనికోర్టు ఆవరణలో పోలీస్ కోఆర్డినేషన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కక్షిదారులు రాజీద్వార తమ కేసులను పరిష్కరించుకోవాలని రాజీమార్గమే రాజ మార్గమని అన్నారు. బాధితులు పెద్ద సంఖ్యలో లోక్ అదాలత్ కు హాజరై సమస్యలను రాజీమార్గంలో పరిష్కరించుకొని పోలీస్ కేసుల నుండి విముక్తి పొందాలని సూచించారు. కక్షిదారులు రాజీకొరకు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఏ పి పి బి. కార్తీక్, ఆమనగల్లు, కడ్తాల సీఐలు బి. ప్రమోద్ కుమార్, ఎస్, శివప్రసాద్, విష్ణువర్ధన్ రెడ్డి, ఎక్సైజ్ సీఐ బద్యనాథ్ చౌహాన్, ఎస్సై లు కే. బలరాం, ఏ. శ్రీకాంత్ కోర్ట్ సిబ్బంది, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## పాఠశాల పనులు వేగంగా నాణ్యతగా త్వరితగతిన పూర్తి చేయాలి





శంకర్పల్లి మేజర్ న్యూస్( జూన్ 1) అమ్మ ఆదర్శ పాఠశాల కింద ఎంపిక చేయబడిన ఫతేపూర్ రామంతపూర్ పాఠశాలల్లో జరుగుతున్న పనులను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు . ఆయన శనివారం పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమయ్యే జూన్ 12 లోపు విద్యార్థులకు అవసరమయ్యే మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంయుక్తంగా కృషి చేయాలని ఆదేశించారు. విద్యుత్తు మంచినీరు, టాయిలెట్స్ పనులు వేగంగా చేపట్టాలని పనులలో నాణ్యత లోపిస్తే బిల్లును నిలిపివేస్తామని హెచ్చరించారు. పాఠశాల జూన్ 12న ప్రారంభమవుతున్నందున అంతకుముందే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పనులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మరోసారి వస్తానని అప్పటివరకు ఎక్కడ ఎలాంటి పెండింగ్ పనులు ఉండరాదని హెచ్చరించారు.

## ప్రవేట్ బస్సు ఢీ మహిళ మృతి



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 01): మీర్పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రైవేటు బస్సు ఢీకొనీ మహిళ మృతి చెందిన సంఘటన. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు వివరాలు.. బాలాపూర్ మండలం మీర్పేట్ కార్పొరేషన్ లెనిన్ నగర్ చెందిన బేడ బుడగ జంగం కళ్లెం బాలమణి (65) మిథాని లో గార్డెన్ వర్క్ చేస్తూ ఉంటూ శనివారం ఉదయం బడంగ్పేట్ లోనున్న అపోలో మెడికల్ షాప్ కు వెళ్లి మందులు తీసుకొస్తున్న తిరుగు మార్గమధ్యంలో అక్కడే ఉన్న ఒక ప్రైవేటు ట్రావెల్స్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో టీ ఎస్ 07 యు జి 4448 నెంబర్ గల బస్సు వెనికి రావడంతో వెనుక టైర్లు కిందపడి అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న మీర్పేట్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతి దేహాన్ని ఉస్మానియా ఆసుపత్రి మార్చురికి తరలించారు, నిర్లక్ష్యంగా నడిపిన బస్ డ్రైవర్ ను అదుపులో తీసుకొని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి పారిజాత



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 01): బడంగ్పేట్ మునిసిపల్ కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకల్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తోపాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... వాయు పుత్రుడిని భక్తిశ్రద్ధలతో ప్రార్థిద్దాం... జీవితంలోని ప్రతి ప్రయత్నంలో విజయం సాధిద్దాం.. స్వామివారి ఆశీర్వాదం అందరికీ దక్కాలని కోరుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి దెప భాస్కర్ రెడ్డి, ఆదిమల్ల జంగయ్య, లాల్ సతీష్ గౌడ్, మంకాల భాస్కర్, లాల్ శేఖర్ గౌడ్, గురుజన్ని శ్రీనివాస్, కళ్లెం నరేష్ గౌడ్. లాల్ శేఖర్. విజయ గౌడ్, ఆదిల నరేందర్, కుమ్మర చెన్నయ్య రాజు, ముదిరాజ్ శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 01): శనివారం మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ టి. ఎస్. ఆర్. నగర్ లో పంచముఖి హనుమాన్ దేవాలయం వద్ద స్థానిక కార్పొరేటర్ జిల్లెల్ల అరుణా ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో హోమం పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో 27వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి, ఎం. చందు కాలనీవాసులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పసునూరి బిక్షపతి చారి తోపాటు పలువురు అతిథులను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బిక్షపతి చారి మాట్లాడుతూ... ఇంత మంచి కార్యక్రమాలు నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులకు తన ధన్యవాదాలు శ్రీ హనుమన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

## నాదర్గుల్ కథలు, బాలల కథల సంపుటి ఆవిష్కరణ



బాలాపూర్ మేజర్ న్యూస్( జూన్ 01): కథలు బాలల్లో మంచి చెడుల తారతమ్యాన్ని తెలుపుతూ వారిలో వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తాయని స్థానిక కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనిశనివారం నాదర్గుల్ కు చెందిన ప్రముఖ బాలసాహితీవేత్త పైడిమర్రి రామకృష్ణ రచించిన తాజా బాలల కథల సంపుటి ' నాదర్గుల్ కథలు' పుస్తకాలను నాదర్గుల్ కార్యాలయంలో 9వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ....నాదర్గుల్ కథల సంపుటిలో మొత్తం 32 కథలున్నాయి. ఈ కథలన్నీ బాలలకోసం సృష్టించిన కథలు. కథలన్నీ పాతకాలానికి చెందిన వాతావరణంలో నాదర్గుల్ చుట్టుపక్కల ప్రాంతాలలో జరిగినట్లు రాసిన కథలు.ప్రతి కథలో బాలలకు నీతినో, మంచి సందేశాన్నో తెలిపేవిగా ఉంటాయని నిమ్మల సునీత తెలిపారు. బాలలకోసం గతంలో 8 కథా సంపుటాలు వెలువరించిన పైడిమర్రి రామకృష్ణ అనేక బాలసాహిత్య పురస్కారాలతోపాటు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి, సాహితీ పురస్కారాలు గతంలో అందుకున్నారనీ అన్నారు. నేటికీ బాలసాహిత్య పరిషత్ కోశాధికారిగా ఆయన సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నిమ్మల సునీత తన కార్యాలయంలో పైడిమర్రి రామకృష్ణ ను సత్కరించి బాలసాహిత్యంలో కేంద్రసాహిత్య పురస్కారం కూడ పైడిమర్రి రామకృష్ణ అందుకోవాలని అభినందించారు. నాదర్గుల్ కథల సంపుటిని నిమ్మల సునీత శ్రీకాంత్ గౌఢ్ దంపతులకు రచయిత అంకిత మిచ్చారు. ఈకార్యక్రమంలో భాగ్యనగర్ బ్యాంక్ డైరెక్టర్ తోట ప్రతాప్ రెడ్డి, గ్రామస్తులు మంత్రి కృష్ణ, చేగూరి అమరేందర్ రెడ్డి,తోట అరవింద్ రెడ్డి, లాలం మహేందర్ యాదవ్, నిమ్మల రవికాంత్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, శ్రీధర్ ముదిరాజ్ , యాతం వెంకటేష్ యాదవ్.శ్రీశైలం యాదవ్,జెనిగే నర్సింగ్ యాదవ్, తదితరుల పాల్గొన్నారు.

### నంది వనపర్తిలో వైభవంగా హనుమాన్ జయంతి హెూమం భారీ ర్యాలీ



యాచారం మేజర్ న్యూస్ ( జూన్ 01) క్రమశిక్షణ కార్యనిర్వాహన స్వామి భక్తికి ఆంజనేయస్వామి ప్రత్తిక అని ఆలయ అర్చకులు రాఘవేంద్ర శర్మ ,మూడేడ్ల వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం శ్రీ ఆంజనేయం స్వామి జయంతి పురస్కరించుకొని 200 మందితో యువకులు భారి ఎత్తున ఆంజనేయ స్వామి జెండాలతో ద్విచక్ర వాహనంపై ర్యాలీ నిర్వహించారు. కొమ్మొనిబావి ఆంజనేయస్వామి, బొల్లి గుట్ట తండా ఆంజనేయ స్వామి ఆలయం, కరిద్దోన్ బావి ఆంజనేయ స్వామి ఆలయం, పిల్లిపేల్లి ఆంజనేయస్వామి ఆలయం, అయ్యగా వారి గుడలోని ఆంజనేయ స్వామి ఆలయం, నజ్దిక్ సింగారంలో ఆంజనేయస్వామి ఆలయం ర్యాలీగా తిరుగుతూ అక్కడక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి మొక్కలు మొక్కరు. అనంతరం నందివనపర్తి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో హెూమం నిర్వహించి సాయంత్రం అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొండూరి రామనాథం, సంగెం గణేష్, పోలిపల్లి యాదయ్య, నర్ర శ్రీశైలం, కొండపురం శ్రీకాంత్,కొండాపురం లక్ష్మణ్, నిఖిల్ కుమార్ రెడ్డి, శివకుమార్ రెడ్డి, సంతోష్ కుమార్, కొండూరి అంజయ్య, మాతృ మండలి సభ్యులు రుద్రమ, దీపికారాణి,తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే బంగారు భవిష్యత్తు

**- ప్రభుత్వ పాఠశాలలకు మరింత కృషి చేయాలి**

**- విద్య సామాజిక బాధ్యత రిటైర్డ్ ఐఏఎస్.అధికారి.అంకూరి మురళి**



యాచారం మేజర్ న్యూస్( జూన్ 01) : విద్య తోనే బంగారు భవిష్యత్ ఉందని. యువత పెడదారినా. వెళ్లకుండా. ప్రభుత్వ పాఠశాలలలో అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని రిటైర్డ్ ఐఎస్ అధికారి మళి అన్నారు..విద్య కోసం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో ఎన్నో సహాయ సహకారాలు అందిస్తున్నానని మరింత సహాయ సహకారాలు అందించడానికి దాతలు ముందుకు రావాలని అన్నారు. శనివారం.రోజున యాచారం మండలము లోని చింతపట్ల, నల్లవెల్లి. మొండి గౌరెల్లి. తదితర గ్రామాలకు గౌరవ ఐఏఎస్.అధికారి,ఆంధ్రప్రదేశ్ విద్య వ్యవస్థను నాడు- నేడు తో బాగుపరిచిన ఆకునూరి మురళీ . బృందం. తెలంగాణ. లో యాచారం మండలంలోని పర్యటించడం జరిగింది. గ్రామ ప్రజలతో, ఉపాధి హామి పనికి వెళ్ళే వారితో, అంగన్వాడి టీచర్ లతో, విద్యవ%శీ%తులతో, గ్రామం లో ఉండే ఉపాధ్యాయులతో గ్రామాలలో తిరుగుతూ విద్యాభివృద్ధి, పాఠశాల ల బాగు కోసం ఎం చేస్తే బాగుంటుందని, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎం చేస్తే అందుతుందని చర్చించారు. చింతపట్ల గ్రామం లో ప్రభుత్వ బడులను సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు,అన్ని బడులు ఇలా ఉంటే బాగుంటుందని అన్నారు. గ్రామం లో బడులకు సహకారం అందించిన సంస్థలను, మన ఊరు మన బడి అనే సంస్థను స్థాపించి దాతల సహకారం తో ప్రభుత్వ బడులను అభివృద్ధి చేస్తు, వేసవిలో కూడా గ్రామం లోని విధ్యార్థులకు, ఉచిత ఇంగ్లిష్ తరగతులు, వేసవి క్రీడ శిబిరం ఏర్పాటు చేసిన మహ్మద్ సాబేర్ గారిని, ఉపాధ్యాయులు అంజయ్య గారిని,శ్రీకాంత్,శ్రీహరి, జహంగీర్ గారికి అభినందనలు తెలిపారు. చింతపట్ల గ్రామం లో రచ్చబండ వద్ద జరిగిన సమావేశం లో విద్యార్థులు,తల్లి తండ్రులతో విద్య అభివృద్ధి గురించి చర్చించారు. ప్రతి గ్రామం లో విద్యావంతులు ముందుకు వచ్చి గ్రామ స్థాయిలో విద్య అభివృద్ధి ప్రణాళిక సంఘాలను ఏర్పాటు చేసి, గ్రామం లో పాఠశాలలు, విద్య అభివృద్ధి కోరకు సహకారం అందించాలని, సమాజం లో కేవలం విద్య తోనే కుటుంబ, గ్రామ,రాష్ట్ర, దేశ అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రజలకు మంచి విద్య, ఆరోగ్యం ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.తల్లి తండ్రులు, యువకులు ముందుకొచ్చి రాజకీయనాయకుల ను అడగాలని, అలా అయితేనే మార్పు సాధ్యమని తెలిపారు.ఈరోజు చర్చించిన విషయాలు ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్తామని అన్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయులు జగదీశ్, మల్లేష్, మహేశ్,సాబేర్ మాట్లాడుతు పాఠశాల ల్లో ముందుగా మౌళిక వసతులు కల్పించి, స్కావెంజర్లను,వాచ్ మెన్ లను నియమించాలని, మధ్యాహ్న భోజనం బాధ్యత నుండి ఉపాధ్యాయులను తప్పించాలని, ఉపాధ్యాయుల స్వేచ్చగా తరగతులు బోదించేలా మిగతా పనులు చెప్పొద్దని మురళీ సార్ దృష్టికి తీసుకెళ్లారు.ఈరోజు కార్యక్రమం లో రిటైర్డ్ ఐఏఎస్ అకునూరి మురళీ సార్, ప్రొఫెసర్ లక్ష్మి నారాయణ గారు, ప్రొఫెసర్ పద్మాజక్షి గారు , ఎన్ఆర్ఐ. నిర్మల గారు,ప్రధానోపాధ్యాయులు జగదీష్ గారు,గౌరవ ఉపాధ్యాయులు మల్లేష్,మహేశ్,మహ్మద్ సాబేర్,సురేష్ గ్రామస్తులు యాదగిరి రెడ్డి గారు,జహంగీర్ గారు, కృష్ణ గారు, రమేష్, యాదయ్య,ఇందిర మరియు గ్రామ ప్రజలు, యువకులు,తల్లి తండ్రులు,విద్యార్థులు తదితరులు.పాల్గొన్నారు.

# నకిలి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

- ఫర్టిలైజర్ యజమాన్యులు లూజ్ విత్తనాలు అమ్మవద్దు
- గౌతాపూర్‌లో ఉపాధి హామీ కూలి రైతులకు అవగాహన
- తాండూర్ వ్యవసాయ సహాయక అధికారి రుద్ర మూర్తి

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జూన్ 01)ః
నకిలీవిత్తనాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు నకలీవిత్తనాలు వేసి గోసపడొద్దని తాండూరు వ్యవసాయ సహాయక అధికారి రుద్రమూర్తి అన్నారు. శనివారం తాండూరు మండల పరిధిలోని గౌతపూర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీలు రైతులతో నక్కిలి విత్తనాల కొనుగోలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్సు కలిగిన దుకాణాల్లో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. ఎవరైనా లూజుగా విత్తనాలు అమ్మ జూపితే వ్యవసాయశాఖకు తెలియజేయాలన్నారు. విత్తనాలు కొనేటప్పుడు బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రైతుకు ఇచ్చిన బిల్లులో లాట్‌నెంబర్, వెరైటీ పేరు, ఎక్స్‌పైరీ వంటి విషయాలు ఉన్నాయాలేవాఅన్నది చూసుకుని ప్యాకెట్‌తో సరిపోల్చుకోవాల న్నారు. వేసవి దుక్కులు, పచ్చిరొట్ట



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ సహకా అధికారి రుద్రమూర్తి

ఎరువులద్వారా కలిగే ప్రయో జనాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## తాండూరులో ఘనంగా జరుపుకున్న రఘురెడ్డి బర్త్ డే వేడుకలు

- పెద్ద సంఖ్యలో పాల్గొన్న పార్టీ నేతలు, మిత్రులూ



రఘు బర్త్ డే వేడుకల దృశ్యం.

తాండూరు మేజర్ న్యూస్ (జూన్ 01)ః తాండూరు టౌన్‌లో శనివారం నాడు స్థానిక తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పిఆర్‌ఓ పంజుగుల రఘుమ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. బిఆర్ఎస్ పార్టీ నేతలు, రఘు మిత్రులూ ఈ వేడుకలను ధూమ్-ధామ్ గా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత విఠల్ రెడ్డి అధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. రఘుమరెడ్డికి ప్రతి ఒక్కరూ బర్త్ డే విషెస్ చెప్పారు. మున్ముందు ఇలాంటి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకోవాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి,సీనియర్ నేత ఎంపిటీసీ విజయ్ కుమార్, తాండూరు టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ గౌడ్,బషీరాబాద్ మండలం ప్రెసిడెంట్ నర్సిరెడ్డి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వివాహిత మృతి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 01)ః
చికిత్స పొందుతూ వివాహిత మృతి చెందిన సంఘటన కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామంలో చోటుచేసుకుంది. మృతురాలి సోదరుడు చాకలి రఘునాథ్ తెలిపిన వివరాల ప్రకారం... బండవెల్కిచర్ల గ్రామానికి చెందిన చాకలి ఆంజనేయులుకు తన చెల్లి అయిన రాధిక (24) ను 2019లో ఇచ్చి వివాహనం చేయడం జరిగింది. కాగా మే 30న రాత్రి 10 గంటల ప్రాంతంలో బావ అయిన ఆంజనేయులు ఫోన్ చేసి మీ చెల్లికి ఆరోగ్యం బాగోలేదు చికిత్స నిమిత్తం మహబూబ్ నగర్ ఆసుపత్రికి తీసుకు వెళుతున్నామని చెప్పగా మరునాడు అనగా మే 31న మహబూబ్ నగర్ ఓ ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లడం జరిగింది. చికిత్స పొందుతూ మా చెల్లి రాధిక మధ్యాహ్నం 2గంటల 45 నిమిషాలకు మృతి చెందింది. మా చెల్లి మృతిపై అనుమానం ఉందని శనివారం కుల్కచర్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని చెప్పారు. ఫిర్యాదుదారుని దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అన్వేష్ రెడ్డి తెలిపారు.

### శ్రీ శివరామ క్షేత్ర ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ జానకి ఎంక్లేవ్ లో నెలకొన్న శ్రీ శివరామ క్షేత్ర ఆలయమునకు ఆలయ స్థల దాత యజమానులైన జానకి ఎన్క్లేవ్ సంక్షేమ సంఘం వారిచే ఆలయ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని ఆలయ ప్రాంగణంలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు.లక్ష్మారెడ్డి, ఈశ్వరయ్య, దామోదర్ రెడ్డి ,వెంకటేష్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు, సంక్షేమ సంఘ కార్యవర్గం ,సలహాదారులు, కాలనీ ప్రముఖులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీర్వాదంతో గెలుపు మాదే

### బిజెపి యువ నాయకులు విశ్వజిత్ రెడ్డి



అమ్మవారిని దర్శించుకున్న విశ్వజిత్ రెడ్డి తదితరులు

కోటపల్లి మేజర్ న్యూస్ (జూన్ 01)ః
పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో విజయం వరిస్తుందని బిజెపి యువ నాయకులు విశ్వజిత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. శనివారం కోటపల్లి మండల కేంద్రంలోని శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయ ద్వితీయ వార్షికోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ యాదవ్, రాజు నాయక్, యువ నాయకులు శివకుమార్, తలారి రాజు,ఎంపిటీసీ బందయ్యా, శరణారెడ్డి, యాదగిరి, లక్ష్మణ్,చంద్రయ్య, మహేందర్ దొర, జగన్ రెడ్డి, బాల్రాజ్,, తిరుపతిరెడ్డి, రాంరెడ్డి,హనుమంత్ రెడ్డి, రావిరాల రవి, కావాలి అనంతయ్య, ఓగులపురం రాజు, కావలి వెంకటయ్య, యువజన సంఘం నాయకులు ఉన్నారు.

## రానున్న వర్షాకాలాని అధిగమించేలా పనులలో వేగం పెంచాలి

కర్మన్ ఘాట్,మేజర్ న్యూస్ :
ఈరోజు ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో పద్మనగర్ కాలనీ, న్యూ పద్మనగర్ నందు ఎస్.ఎన్.డి.పి నిధుల ద్వారా ప్రారంభించిన బాక్స్ టైప్ ట్రాక్ లైన్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...బాక్స్ డ్రైన్ పనుల్లో క్యాచ్ పిట్ నిర్మించకుండా నాణ్యత లోపంతో సదరు కాంట్రాక్టర్ పనులు చేస్తున్నారని కాలనీవాసులకు ఇబ్బందిగా సీవరేజ్ లైన్లు, కేబుల్స్ లైన్స్ మరియు త్రాగునీటి పైప్లైన్ లను నాల మధ్యలో లేకుండా నాల స్లాబ్ కిందనుండి వేయాలని జాప్యం లేకుండా వెంట వెంటనే పునరుద్ధరిస్తూ పనులు కొనసాగించాలని అని అన్నారు.

వరదనీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రధాన రహదారిపై వరద నీటి కాలువ నిర్మించాలని తెలిపారు ఇప్పటికే పూర్తిచేసిన ఎస్.ఎన్.డి.పి నాలకు ఇరువైపులా సి.సి రోడ్డు ను కూడా వెంటనే వెయ్యాలి లేని పక్షాన పనులు వెంటనే నిలిపివేయాలని కాంట్రాక్టర్ కు చెప్పడం జరిగింది, అధికారులు వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని ఒకరికొకరు సమన్వయం చేసుకొని పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. పనుల విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రక్షణ చర్యలు పాటిస్తూ పనులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి చంపపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, పద్మనగర్ కాలనీ అధ్యక్షులు జయవర్ధన్ రెడ్డి, వీరారెడ్డి, రామకృష్ణ, ఆంజనేయులు ,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న తాండూరు మున్సిపల్ వైస్-చైర్ పర్సన్ దీప దంపతులు



తాండూరు మేజర్ న్యూస్ (జూన్ 01)ః తాండూరు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శ్రీమతి దీప నర్సింహులు తమ కుటుంబ సభ్యులతో కలిసి శనివారం నాడు తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారినీ దర్శించుకున్నారు. వైస్ చైర్ పర్సన్ శ్రీమతి దీప తన భర్త నర్సింహులు తన కూతుర్లు ఐన పట్లోళ్ల సాయి రాఘ,సాయి శ్లోక లతో పాటు అక్క సావిత్రమ్మతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆశీర్వాదంతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరుకున్నారు.

### నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే

## కఠిన చర్యలు

### ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్



ఫర్టిలైజర్ షాప్‌ను తనిఖీ చేస్తున్న దృశ్యం

ధారూర్, మేజర్ న్యూస్ (జూన్ 01)ః మండల కేంద్రంలోని పలు పెస్టిసైడ్స్,సీడ్స్ షాపుల ను శనివారం మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ,ఎస్సై వేణుగోపాల్ గౌడ్ సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. పలు విక్రయ కేంద్రాలలోని నిర్వాహకులకు నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అదేవిధంగా షాపులలో ఉన్న స్టాక్ వివరాలు,లైసెన్సుల పేపర్లు,ఎవరికి విత్తనాలు విక్రయం చేస్తున్నారో దానికి సంబంధించిన రిజిస్టర్లను తనిఖీచేశారు. ఎవరైనా నకిలీ పత్తి విత్తనాలు రైతులకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని షాప్ యజమానులకు తెలిపారు.

### రైతులు వ్యవసాయ శాఖ

## అనుమతులు ఉన్న డీలర్స్ నుండే

### విత్తనాలు కొనుగోలు చేయాలి - ఏఈఓ జగదీశ్వర్



సమావేశంలో మాట్లాడుతున్న ఏఈఓ జగదీశ్వర్.

ఘట్‌కేసర్ మేజర్‌న్యూస్(జూన్ 01) : రైతులు వ్యవసాయ శాఖ నుండి అనుమతులు ఉన్న డీలర్స్ నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని వ్యవసాయ విస్తరణ అధికారి జగదీశ్వర్ తెలిపారు. ఘట్‌కేసర్ మండలం ఏదులాబాద్ గ్రామంలోని రైతు వేదికలో శనివారం రైతులకు విత్తనాల కొనుగోలుపై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంచే గుర్తింపు ఉన్న డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసి రషీదు తీసుకోవాలని, విత్తనాల ప్యాకెట్లను పంటకాలం పూర్తి ఆయ్యే వరకు భద్రపరుచు కోవాలన్నారు. గడువు తీరిన విత్తనాలను తీసుకోవద్దని రైతులకు సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలతో పాటు పిడి యాక్టు కేసు నమోదు చేయనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు సుక్కయ్య, రాజిరెడ్డి, మంకం శ్రీనివాస్, ఆంజనేయులు, సంతోష్‌రెడ్డి, జెనిగే లింగం తదితరులు పాల్గొన్నారు.

## కుప్ప కూలిన నిర్మాణంలో ఉన్న స్లాబ్



మణికొండ, మేజర్ న్యూస్ (జూన్ 1): నిర్మాణంలో ఉన్న స్లాబ్ ఒక్కసారిగా కుప్పకూలింది. ఏమి కాక పోవడంతో అందరు ఉపిరి పిల్చుకున్నారు. మణికొండ మున్సిపల్‌లోని పరిధిలోని అల్కాపూర్ టౌన్ షిప్ రోడ్ నెంబర్ 13లో హనుహనోహర్ నిర్మిణాసంస్థ నిర్మిస్తున్న ఆర్ ఆర్ నిర్మాణం 6403 గజలా స్థలంలో నిర్మిస్తుండగా సెంట్రింగ్ రాడ్లపై స్లాబ్ కోసం అన్ని ఏర్పాట్లు చేసిన తరువాత ఒక్కసారిగి స్లాబ్ కూలడంతో అందరు పరుగులు తీసారు. గతంతో ఇదే బిల్డర్ నిర్మాణం చేస్తుండ గా బారి సెల్లార్ తీస్తుండగా ట్రాక్టర్ ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. అంతే కాకుండా చుట్టు పక్కల భారీ నిర్మాణాలు చేస్తూ బండ్లబాట అక్రమించుకొని నిర్మాణం చేస్తున్న రెవిన్యూ శాఖ నోరు మెదపక పోవడంతో నిర్మానాలకు అధికారులు క్లియరెన్స్ ఇస్తుండగా స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు బహుల అంతస్తులపై ఒక కన్ను వెయాలని పలువురు కొరుతున్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 1) :చేవెళ్ల మండలంలోని అన్ని గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం భక్తులు ఆంజనేయుడి దేవాలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు హనుమాన్ దేవాలయాల్లో భక్తులతో దేవాలయాలు కిటకిటాలాడాయి. చేవెళ్ల మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో భక్తులు ప్రత్యేకంగా ఆంజనేయుడికి అభిషేకాలు, అర్చనలు చేయించారు. దీంతో దేవాలయం రామజపంతో భక్తులు పరవశించిపోయారు. జై శ్రీరామ్ అంటు భక్తులు ఆంజనేయుడికి పూజలు చేసి తమ మొక్కులు తీర్చకున్నారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లోని హనుమాన్ దేవాలయాల్లో భక్తులు పూజలు చేశారు. రాత్రి సమయంలో భక్తులు, కీర్తనలు అలపించారు. ఈకార్యక్రమంలో ఆయా గ్రామాల భక్తులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్ట రీత్యా కఠిన చర్యలు

### జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్



ఫర్టిలైజర్‌షాప్‌ను తనిఖీ చేస్తున్న డిఏఓ గోపాల్

మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (మే 01): ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాపులను ఏవో జయశంకర్ తో కలిసి పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... డీలర్లు అందరికీ కచ్చితంగా స్టాక్ రిజిస్టర్ బిల్ బుక్కులు స్టాక్ బోర్డ్ పెట్టిప్రతిరోజు అప్డేట్ చేయాలని డీలర్లకు సూచించారు. రైతులు బిల్లులు లేకుండా విత్తనాలు కొనుగోలు చేయవద్దన్ని తెలిపారు. లైసెన్స్ లేకుండా రాత్రివేళల గ్రామాలలో సంచరించే నకిలీ విత్తనాలు అమ్మడానికి వచ్చిన వ్యక్తుల నుండి ఎట్టి పరిస్థితులను కొనుగోలు చేసి మోసపోవద్దని సూచించారు. తగినంత పత్తి విత్తనాలు స్టాక్ ఉందని తెలిపారు రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పెంటయ్య, ఆయా ఫర్టిలైజర్ షాప్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు పత్తి విత్తనాల విక్రయాలు

- ఫర్టిలైజర్ షాప్‌లలో ఆకస్మిక తనిఖీలు
- అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే షాపులు సీజ్






శంకర్పల్లి మేజర్ న్యూస్(మే 27) ఈనెల ఆదివారం రోజున అధిక ధరలకు పత్తి విత్తనాల విక్రయం శీర్షికకు జిల్లా వ్యవసాయాధికారి గీతారెడ్డి స్పందించారు. సోమవారం రోజున శంకరపల్లి లోని పలు ఫర్టిలైజర్ షాప్ లలో మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అంతేకాకుండా మహాలింగాపురంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ షాపులలోనైనా సరే విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒకవేళ ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ ధరలకు విత్తనాలు విక్రయిస్తే వారి షాపుల లైసెన్సులు రద్దు చేస్తామని అన్నారు. రైతులు తమకు ఏ షాప్ లో అయినా సరే పత్తి విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే తమకు సమాచారం ఇవ్వాలని, రైతులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని అన్నారు. రైతులు లూస్ విత్తనాలు తీసుకోవద్దని, ప్యాకింగ్ విత్తనాలు పక్కాగా బిల్లులు తీసుకోవాలని అన్నారు. రైతులు పంట వచ్చేవరకు తమ బిల్లులను జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు. మండల అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ మండలంలో ఎక్కడ అధిక ధరలకు విత్తనాలు వికరిస్తే తమకు సమాచారం ఇవ్వాలని రైతులకు సూచించారు.

# పారదర్శకంగా బియ్యం పంపిణీ చేయాలి

- బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు
- పౌరసరఫరా శాఖ జిల్లా అధికారి రాజేశ్వర్



గోదాంలో పలు విషయాలు వెల్లడిస్తున్న
పౌరసరఫరా శాఖ జిల్లా అధికారి రాజేశ్వర్

తాండూరు, మేజర్ న్యూస్ (జూన్ 01): సివిల్ సప్లై వ్యవస్థలో డీలర్ల పాత్ర కీలకమైనదని పారదర్శంగా ప్రజలకు బియ్యం పంపిణీ చేయాలని పౌరసరఫరా శాఖ జిల్లా అధికారి రాజేశ్వర్ అన్నారు. శనివారం తాండూర్ సివిల్ సప్లై గోదాంలో డి ఎం సుగుణతో కలిసి గోదాంలో గల నిల్వలు నాణ్యతలను పరిశీలించారు. అనంతరం డీలర్లతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేషన్ డీలర్లు ప్రతి ఒక్కరూ బియ్యం పంపిణీలో సమయపాలన పాటించాలని సూచించారు. అదేవిధంగా మీ షాపుల వద్ద ఇతర ప్రాంతాలలో ఎవరైనా బియ్యం కొన్నా అమ్మినా సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. ఎవరైనా బియ్యం అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీలర్లు గోదాంలో ఏర్పాటు చేసిన కాంట్రాల పైనే బియ్యం తీసుకోవాలని అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు బియ్యం పంపిణీ చేయాలని కచ్చితంగా ఒకటో తేదీ మాత్రం ప్రారంభించాలని తెలిపారు. ఈపాస్ మిషన్ లో ఉన్న బియ్యం నిల్వలు రేషన్ దుకాణంలో ఉన్న నిల్వలు సమానంగా ఉండాలని వేరియేషన్స్ వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంత్యోదయ కార్డులు కలిగిన డీలర్లు పంచదార డీడీలు కట్టానని అంత్యోదయ కార్డు వారికి చక్కెర పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. ప్రతి నెల రెండు నెలలకు ఒకసారి సివిల్ సప్లై గోదాములలో సమావేశం నిర్వహిస్తామని డీలర్ల సమస్యలు గోదాంలో గల సమస్యలపై రివ్యూ నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. బియ్యం అక్రమ రవాణా పై డీలర్లు అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం డిఎం సుగుణ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన బియ్యం పంపిణీ చేసేందుకు డీలర్లకు కూడా నాణ్యమైన బియ్యాన్ని అందిస్తామని డీలర్లకు సకాలంలో బియ్యం అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గోదాంలో గల కాంటాను లీగల్ మెట్రాలజీ వాళ్ళతో తనిఖీ చేయిస్తామని పేర్కొన్నారు. డీలర్లకు ఒకరోజు ముందే పంపిణీ చేస్తామని గోదాం ఇంచార్జి తెలపాలని రూట్ మ్యాప్ ఏర్పాటు చేసుకొని డీలర్లకు సకాలంలో బియ్యం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో గోదాం ఇన్చార్జి రవికుమార్ రేషన్ కార్డ్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు జుకారెడ్డి ,ఉపాధ్యక్షులు శ్రీనివాస్ , పెద్దెముల్ తాండూర్ తాండూరు పట్టణ యాలాల్ బషీరాబాద్ మండలాల అధ్యక్ష కార్యదర్శులు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.



# వైభవంగా హనుమాన్ జన్మోత్సవ ర్యాలీ

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొండ విశ్వేశ్వర్ రెడ్డి,అందేలా శ్రీరాములు,కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి





జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూన్ 01):శ్రీ పంచముఖి హనుమాన్ వ్యాయామ శాల కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జన్మోత్సవ ర్యాలీ శనివారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు.హనుమాన్ జన్మోత్సవాన్ని పురస్కరించుకొని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామం ధ్యాసాంజనేయ స్వామి ఆలయంలో పంచముఖి హనుమాన్ వ్యాయామ శాల కమిటీ సభ్యులు పూజాది కార్యక్రమాలు నిర్వహించి,బైక్ ర్యాలీని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందేలా శ్రీరాములు యాదవ్,తూళ్ల వీరేందర్ గౌడ్,మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి,బడంగ్ పేట్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి,ఎడ్ల కృష్ణారెడ్డిముఖ్య అతిథులుగా పాల్గొని ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.మామిడిపల్లి గ్రామం నుండి ప్రారంభమైన హనుమాన్ జన్మోత్సవ ర్యాలీ జల్ పల్లి గ్రామం,శ్రీ రామ కాలనీ, పహాడీ షరీఫ్, రంగనాయకుల కాలనీ మీదుగా మామిడిపల్లి ధ్యాసాంజనేయ స్వామి ఆలయానికి చేరుకుంది.ఈ సందర్భంగా హనుమాన్ ర్యాలీలో యువత డిజే సౌండ్, భక్తి పాటలతో ర్యాలీ కొనసాగించారు. హనుమాన్ ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా మహేశ్వరం ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి పర్యవేక్షణలో పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి, ఎస్సైలు భాస్కర్,వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ ర్యాలీలో హనుమాన్ భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నార్సింగి చైర్మెన్, వైస్ చైర్మెన్లు ఎన్నికైన నేపథ్యంలో కాంగ్రెస్ నాయకులకు సన్మానం



గండిపేట్, మేజర్‌న్యూస్ (జూన్ 01) : నార్సింగి మున్సిపాలిటీ నూతన చైర్మెన్, వైస్ చైర్మెన్‌లను ఎన్నుకున్న నేపథ్యంలో శనివారం పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులను సన్మానించారు. మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్‌లు పదవీ బాధ్యతలు చేపట్టడంతో కోకాపేట్‌లో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి, రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, గండిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్‌యాదవ్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దుర్గేష్ యాదవ్, అమరేందర్‌రెడ్డి, శివారెడ్డి, పత్తి ప్రవీణ్, గండిపేట్ మాజీ సర్పంచ్ గణేష్, యాదగిరిలు పాల్గొన్నారు.

### నల్లవారిపల్లిలో వివాహిత మహిళ అదృశ్యం – కేసు నమోదు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 01): మాడ్గుల మండలం నల్లవారిపల్లి గ్రామానికి చెందిన మేడల మమత అను వివాహిత మహిళ గతనెల 4న ఇంట్లో ఎవరికి చెప్పకుండ ఎక్కడికో వెళ్ళిపోయందని మాడ్గుల సర్కిల్ ఇన్స్పెక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ముగ్గురు సంతానంలో ఇద్దరు పిల్లలను ఇంట్లోనే వదిలి ఒక కుమార్తెతో కలిసి వెళ్ళిపోయిన మమత గురించి భర్త, కుటుంబీకులు బంధువుల ఇండ్లు, చుట్టుపక్కల నివాసాల్లో వెతికినా ఆచూకి లభించకపోవడంతో శనివారం మమత భర్త మేడల దశరథ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ వివరించారు.

### జూన్ 3 నుంచి 11 వరకు బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి




శంకరపల్లి మేజర్ న్యూస్( జూన్ 1) శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి ఆ ఇంటి వాళ్లకి అధికారులు ప్రత్యేక వసతులు ఏర్పాటు చేయాలని శంకర్పల్లి ఎంపీడీవో వెరయ్య గౌడ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి లో పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశ మందిరంలో పలు సూచనలు చేశారు అమ్మ ఆదర్శ పాఠశాలలా 18 గ్రామాల కు సంబంధించిన పాఠశాలల్లో టాయిలెట్స్ ఎలక్ట్రిసిటీ వాటర్ టాప్స్ నిధులు మంజూరు అయ్యాయని అందుకుగాను ఆయా గ్రామాలలో పనులు వేగవంతం చేయాలని తెలిపారు. రానున్న వర్షాకాలంలో శిథిలవస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి ఆ ఇంటి వాళ్లకి ప్రత్యేక వసతులు ఏర్పాటు చేయాలని కింది స్థాయిలో ఉన్న ఇండ్లను గమనించి మొరం పోయించి లెవెల్ చేయించాలని సూచించారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ఇచ్చిన ఆదేశానుసారం మేరకు జూన్ 3 నుంచి 11 వరకు కచ్చితంగా గ్రామాలలో ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం గ్రామసభలు నిర్వహించాలని యాక్షన్ ప్లాన్ కి సంబంధించి ప్రణాళికలు వేసుకోవాలని నర్సరీలు డంపింగ్ యార్డులు కన్వర్టర్ చేసి ప్రతి గ్రామాల్లో కంపోస్టు ప్రిపరేషన్ చేయాల్సిందిగా పేర్కొన్నారు ప్రిపరేషన్ చేయాల్సిందిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి గీత గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పెళ్ళిపేరుతో సొంత తమ్ముడు మోసం



షాబాద్,మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని కుమ్మారి గూడ గ్రామంలో సొంత అన్ననే పెళ్లి పేరుతో మోసం చేసిన సంఘటన చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే...కుమ్మరి గూడ గ్రామానికి చెందిన సున్నగంటి లక్ష్మా రెడ్డికి నలుగురు కుమారులు మొదటి కుమారుడు భోజీ రెడ్డి,రెండవ కుమారుడు చంద్ర రెడ్డి(60),మూడవ కుమారుడు వెంకట రెడ్డి,నాల్గవ కుమారుడు నరసింహ రెడ్డి.తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన ఆస్తిని సమానంగా పంచుకున్నారు.రెండవ కుమారుడు అయిన చంద్ర రెడ్డికి ఒక కుమార్తె ఆమె కొంత కాలం క్రితం మరణించింది.ఆమె కుమారుడు,కూతురు మాట్లాడుతూ..కొంత కాలంగా మా తాతయ్యకి మతి స్థిమితం సరిగా లేదు తను నిత్యం పెళ్లి కావాలని ఇదే అదునుగా భావించిన నరసింహ రెడ్డి పెళ్లి చేస్తానని నమ్మించి చేవెళ్ల రిజిస్ట్రేషన్ కార్యాలయానికి తీసుకెళ్ళి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు.మరో తాత అయిన వెంకట రెడ్డి కి తెలియకుండ సర్వే నంబర్ 266లో 0–30 గుంటలు, సర్వే నంబర్ 267లో 0–21 గుంటలు, సర్వే నంబర్ 366 లో 1–03 ఎకరాలు మొత్తం 2–14 ఎకరాల భూమిని నరసింహ రెడ్డి తన పేరు మీదకు రిజిస్ట్రేషన్ చేసుకుని తర్వాత రోజు బోజి రెడ్డి తాతకి సర్వే నంబర్ 366/ఇ/2/2 లో 1–10 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేశాడు. ఇలా మొత్తం 3–24 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని తెలిపారు.ఈ విషయం తమకు నరసింహ రెడ్డి వెంట వెళ్లిన పెద్ద గొల్ల మల్లయ్య, లక్ష్మయ్య వున్నారు.కుమ్మరి పోచయ్య తనకు 10 వేల రూ" వచ్చాయని చంద్ర రెడ్డి భూమి మొత్తం పోయిందని గ్రామస్తులతో అంటుండగా తెలిసిందన్నారు.నరసింహ రెడ్డి తన వెంట వున్న కుమ్మరి గూడ గ్రామానికి చెందిన అక్కపల్లి నరసింహ రెడ్డి కి 15 గుంటలు,క్యామ నారాయణ కు 15 గుంటలు భూమిని రిజిస్ట్రేషన్ చేశాడు. చంద్ర రెడ్డి వెంటనే కోర్టు లో కేసు నమోదు చేశామని చెప్పారు. షాబాద్ సి ఐ, ఎస్ ఐ లు చెప్పగా నరసింహ రెడ్డి నేరం ఒప్పుకొన్నాడు అయినప్పటికి భూమి మాత్రం తిరిగి ఇవ్వమని అంటున్నారని అన్నారు.చంద్ర రెడ్డి మాట్లాడుతు ..ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా భూమిని రిజిస్ట్రేషన్ చేయడంతో గ్రామ ప్రజలు నవ్వుకుంటున్నారని,నాకు డబ్బులు అవసరంలేదని నా భూమి నాకు కావాలని కోరారు.గ్రామ ప్రజలు సైతం ఇటువంటి ఘరానా మోసాన్ని ఎక్కడ చూడలేదని,ఇటువంటి మంచి వ్యక్తిని మోసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# నాలుగు డిఎ / డిఆర్‌లు ఏమయ్యాయి?

హైదరాబాద్, మేజర్‌న్యూస్: " పెన్షనర్‌లకు, ఉద్యోగులకు బకాయిపడ్డ డిఆర్ / డిఎలు అన్నీ వెంటనే విడుదల చేస్తామని కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసి, ఎన్నికలలో గెలిచి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసి ఆరు నెలలు కావస్తున్నా ఇంత వరకు డిఎల మాటెత్తకపోవడం శోచనీయ"మని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల జెఎసి చైర్మన్ కె. లక్ష్మయ్య ఒక పత్రికా ప్రకటనలో తన ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షనర్ల జేఎసి కార్యాలయంలో శనివారం జరిగిన కోర్ కమిటీ సమావేశంలో పెరుగతున్న ద్రవ్యోల్బణం మూలంగా ఆకాశాన్నంటుతున్న ధరలతో పెన్షనర్ల జీవన స్థితిగతులు దినదినం దిగజారిపోతుండటం పట్ల సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జీవితం చరమాంకంలో బతుకు కొనసాగిస్తున్న పెన్షనర్లను ఆర్థిక ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఒక విడత డిఆర్ విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం మరో విడత జులైలో విడుదల చెయ్యడానికి సిద్ధంగా ఉందని, దీంతో పెన్షనర్లు ఐదు (5) డిఆర్ విడతల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఎదురవుతుందని, అది అవాంఛనీయమని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

### – టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 01): విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్ కోరారు. గ్రామీణ క్రీడాకారులకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తోడ్పాటునిస్తుందని ఆయన పేర్కొన్నారు. కడ్తాల్ మండలం మైసిగండిలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న ఎంపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ శనివారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిధిగా హాజరై టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులు, షీల్డ్‌లను అందజేశారు.ఈ సందర్భంగా మల్లేష్ జట్టు మాలిక్ జట్టు పరథమ ద్వితీయ బహుమతులను గెలుచుకోగామొదటి బహుమతి 20 వేల రూపాయలు, షీల్డ్‌ను సభవత్ వినోద్‌నాయక్‌తో కలిసి శ్రీనివాస్‌గౌడ్ అందజేశారు. అదే విధంగా ద్వితీయ బహుమతి 10వేల రూపాయలు, షీల్డ్‌లను టిపిసిసి సభ్యులు శ్రీనివాస్‌గౌడ్ సమకూర్చి విజేత జట్టుకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్య తో పాటు, ఆటలతో పాటు అన్నీ రంగాల్లో రాణించాలని సూచించారు. పట్టుదల ఉంటే సాధ్యంకానిది లేదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్, రాజేష్ గౌడ్ నిర్వాహకులు, క్రీడాజట్ల సభ్యులు స్టాలిన్, కిషన్, రవి, యాదగిరి, రాము, మల్లేష్, తులసిరాం, శివ్లా, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 3 నుండి 8వరకు జాతీయ లోక్ అదాలత్

### – మాడ్గుల సి.ఐ విష్ణువర్ధన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 01): ఈనెల 3వ తేది నుండి 8వరకు ఆమనగల్లు కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మాడ్గుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. భూతగాదాలు, చిన్న చిన్న గొడవలు, యాక్సిడెంట్లు, కొట్లాటల సందర్భంగా నమోదైన కేసుల్లో రాజీ పడదల్చుకున్నవారికి లోక్‌అదాలత్ సదావకాశమని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం సి.ఐ విష్ణువర్ధన్‌రెడ్డి జాతీయ లోక్‌అదాలత్ వివరాలను వెల్లడిస్తూ మాడ్గుల మండలంలోని అన్ని గ్రామాల ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

### ఘనంగా టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి జన్మదిన వేడుకలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 01): మాడ్గుల మండల కేంద్రంలో శనివారం తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్‌కమిటి కార్యదర్శి, మాజీ ఎంపిపి సూధిని రాంరెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ జిల్లాపరషత్ వైస్ చైర్మన్, టిపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్, మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాడ్గుల ఎంపిటిసి కొత్త పాండుగౌడ్, కలకొండ తాజా మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు గొర్రె రవీందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, సుద్ధపల్లి మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మా, మాడ్గుల తాజా మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, మాజీ ఎంపిటిసి ముదెంటి దేవయ్యగౌడ్, రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ మండల కన్వీనర్ సామల నిరంజన్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు ముద్ధం రాములుగౌడ్, మసున విష్ణు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సూధిని రాంరెడ్డిని శాలువాలతో సత్కరించి జన్మదిన కేక్ కట్‌చేయించి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు మారెపల్లి శివగౌడ్, కోనాపురం రాజు తదతరులు పాల్గొన్నారు.

# పాఠాలు చెప్పడం, ఉద్యమాలు చేయడం

# అతడి నైజం



తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో ప్రసంగిస్తూ..

## రంగారెడ్డి జిల్లా (పశ్చిమ) టిజేఏసీ జిల్లా మాజీ చైర్మెన్ కె.శ్రీనివాస్



2023 జూన్,10 న జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో...

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 01)ః జిల్లాలో తెలంగాణ ఉద్యమమే లేదు, ఆంధ్ర పాలకులు ఏమి చేసిన చెల్లుతుంది అంటున్న రోజులవి సామాజిక స్పృహ ఉన్న కొందరు అధ్యాపకులు, ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్య సభ్యులు తరగతులలో విద్యార్థులకు తెలంగాణ ఆవశ్యకతను తెలియజేస్తూ ఉద్యమ పాఠాలు చెపుతూ జిల్లాలో తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకొని పోయెందుకు ' తెలంగాణ లెక్చరర్స్ ఫోరం' (టిఎల్‌ఎఫ్‌ను) ను ఏర్పాటు చేశారు.దీనికి సీనియర్ అధ్యాపకులు, యాజమాన్య సభ్యులు, విద్యావేత్త కె.శ్రీనివాస్ చేసిన కృషి, సహకారం ఉంది.

టిఎల్‌ఎఫ్ అధ్వర్యంలో ప్రతి సంవత్సరం సెప్టెంబరు,17 వ తేదీన ఘనంగా నిర్వహించే 'తెలంగాణ విమోచణ దినోత్సవ వేడుకలు' బాగా కలిసి వచ్చాయి. వేడుకల నిర్వహణకు, అన్ని వర్గాలను వేడుకలలో భాగస్వాములను చేయడంలో శ్రీనివాస్ కృషి అద్వితీయం. దీనితో విద్యార్థులలో తెలంగాణ భావజాల వ్యాప్తి విశేషంగా జరిగింది. మరో వైపు విద్యార్థి ఉద్యమం తీవ్ర రూపం దాల్చింది. దీనికి అప్పటి టీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షులు ఎన్.శుభప్రద్ పటేల్ నేతృత్వం వహిస్తున్నారు. ఈ పరిస్థితులలో వికారాబాద్ లోని అధ్యాపకులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, విద్యార్థి సంఘాల నేతలు, ప్రజా సంఘాలు ముందుకు వచ్చి అప్పటి నలంద కళాశాలలో సమావేశమై స్థానికంగా 'తెలంగాణ ఐక్య కార్యాచరణ కమిటీ' ఒకటి ఏర్పాటు చేసుకున్నారు. దీనికి సమన్వయ కర్తలుగా ఇద్దరిని నియమించారు. అందులో శ్రీనివాస్ ఒకరు.అప్పటి నుండి ఏంఅ అధ్వర్యంలో ఉద్యమ కార్యక్రమాలు కొనసాగాయి.

అందులో భాగంగా ఏంఅ అధ్వర్యంలో పగలు 'రిలే నిరాహార దీక్షలు'జరుగుతుంటే, టిఎల్‌ఎఫ్ అధ్వర్యంలో సాయంత్రం వేలళ్లో గ్రామాల్లో ప్రజలలో చైతన్యం కల్గించడానికి 'ప్రజా చైతన్య యాత్ర ' ఒకటి స్థానిక ధూంధాం కళాకారుల సహకారంతో చేపట్టారు. ఈ రెండింటినీ సమన్వయం చేస్తూ శ్రీనివాస్ అందరి మన్ననలు పొందారు. ఆ పరిస్థితులలో 2010 సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో ఉద్యమాన్ని ప్రణాళిక బద్ధంగా ముందుకు తీసుకొని పోవదానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణ లో ప్రొ.కోదండరాం అధ్యక్షులుగా 'తెలంగాణ ఐక్య కార్యాచరణ కమిటీ'(టిజేఏసి) ఏర్పాటు చేసి, జిల్లాల వారిగా రాష్ట్ర భాద్యులు వెళ్లి జిల్లా టిజేఏసి కార్యవర్గాలను ఎన్నిక చేశారు. అందులో భాగంగా వికారాబాద్‌కు రాష్ట్ర జెఎసి అధికార ప్రతినిధులు సి.విట్టల్, కత్తి వెంకట స్వామి లు వచ్చి అందరితో చర్చించి ఏకగ్రీవంగా కె.శ్రీనివాస్ ను పశ్చిమ రంగారెడ్డి జిల్లా చైర్మెన్‌గా ఎన్నిక చేసి జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. అప్పటి నుండి జిల్లాలోఉద్యమ భాధ్యతలు పూర్తిగా శ్రీనివాస్ పై పఢ్డాయి.

జిల్లా భాధ్యులను తీసుకొని పోయి తాండూరు, పరిగి, చేవెళ్ల, వికారాబాద్, రాజేంద్రనగర్ నియోజక వర్గాల్లో టిజేఏసిలను కమిటీలను శ్రీనివాస్ నియమించారు. నియోజకవర్గ భాధ్యులు మండల కేంద్రాలకు వెళ్లి మండల జేఏసీలను, మండల భాధ్యులు గ్రామాలకు వెళ్లి గ్రామ జేఏసిలను నియమించారు. ఈ రకంగా ఉద్యమ నెట్ వర్క్ ఏర్పాటు చేయడం తో రాష్ట్ర జేఏసి పిలుపు ఇచ్చిన సునాయాసంగా విజయవంతం కావడం జరిగినది. రాష్ట్ర స్థాయిలో ఎవరు పిలుపు ఇచ్చిన టిజేఏసి జిల్లా చైర్మెన్ శ్రీనివాస్, టిఎస్‌జేఏసి జిల్లా చైర్మెన్ శుభప్రద్ పటేల్ లు జోడెద్దులులా కార్యక్రమాలను విజయవంతం చేసే వారు. రాష్ట్ర స్థాయిలో చేపట్టిన సడక్ బంద్, రాష్ట్ర బంద్, రైల్ రొకో, సంసద్ యాత్ర, మిలియన్ మార్చ్, సాగరహారం లాంటి అన్ని కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు వీరు చేసిన కృషి మరువలేము. కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు వీరికి వందలాది మంది విద్యార్థులు, మేధావులు, న్యాయవాదులు, ప్రజా ఉద్యోగ సంఘాలు పూర్తి సహకారం అందించారు.

దీనితో జిల్లాలో ఉద్యమ మే లేదు అన్న పరిస్థితి నుండి జిల్లాకు మంత్రులు, ఆంధ్ర నాయకులు రావడానికి భయపడే పరిస్థితి వచ్చేసింది. ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాలకు తీసీపోని విదంగా జిల్లాలో తెలంగాణ ఉద్యమం కొనసాగింది. చివరికి 2014 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది. 2009 నుండి 2014 వరకు దాదాపు ఆరు సంవత్సరాలు ఉద్యమానికి నాయకత్వం వహించి రాష్ట్రాన్ని సాదించిన తరవాత సంబరాలు జరుపుకొనే వరకు శ్రీనివాస్,శుభప్రద్ లు వెనుతిరుగని పోరాటం చేశారు. గల్లీ నుంచి డిల్లీ వరకు జరిగిన అన్ని కార్యక్రమాలలో వీరు క్రీయాశీల పాత్ర పోషించారు.

**వికారాబాద్ జిల్లా సాదనః**

రాష్ట్ర సాదన ఉద్యమం తో పాటు వికారాబాద్ ప్రజల చిరకాల వాంఛ అయిన వికారాబాద్ జిల్లా సాదన ఉద్యమాన్ని చేపట్టేందుకు ఉద్యమ కాలం లోనె ఉద్యమ నేతలతో 'వికారాబాద్ జిల్లా ఫోరం ( విడిఎఫ్)ను శ్రీనివాస్, శుభప్రద్ పటేల్‌ల నేతృత్వం లో ఏర్పాటు చేశారు. రాష్ట్ర ఏర్పాటు తరువాత కొత్త జిల్లాల ఏర్పాటు సందర్భంలో ప్రభుత్వానికి వికారాబాద్ జిల్లా ఏర్పాటు ఆవశ్యకత ను నివేదించారు. విడిఎఫ్ అద్వ ర్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మ కు,మంత్రులకు తద్వారా ముఖ్యమంత్రికి నివేదించారు. జిల్లా ఏర్పాటు కలను సాకారం చేసుకోవడంలో విడిఎఫ్ కృషి అంటే శ్రీనివాస్, శుభప్రద్‌ల కృషి ఉంది. జిల్లా ఏర్పాటు సంబరాలను వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్ లో ఘనంగా జరిపించారు. తెలంగాణ ఉద్యమంలో వికారాబాద్ జిల్లా సాదనలో చేసిన కృషికి గత సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం జరిపిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో సుపరిపాలన దినోత్సవం (జూన్ 10న) తెలంగాణ జేఏసి జిల్లా చైర్మన్, విడిఎఫ్ అధ్యక్షులు కె.శ్రీనివాస్ ను జిల్లా కలెక్టరు, రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్, తదితరులు ఘనంగా సన్మానించారు.

**'చార్మినార్' జోన్ సాదనలో..**

కొత్త జిల్లాల ఏర్పాటు తరువాత రాష్ట్రంలో కొత్తగా జోన్ లను ఏర్పాటు చేశారు.అందులో వెనుకబడిన జిల్లాగా ఉన్న వికారాబాద్ జిల్లాను గద్వాల జోగులాంబ జోన్ లో చేర్చారు. దీనితో విడిఎఫ్ అద్వర్యంలో వికారాబాద్‌లో జరుగుతున్న ఉద్యమంలో పాల్గొంటూ రాష్ట్ర మంత్రులను కలిసి జోన్ మార్పు కై నివేదించడం జరిగింది. ఆ తరువాత అసెంబ్లీ ఎన్నికలు రావడం, తిరిగి కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం, హామీ మేరకు వికారాబాద్ జిల్లాను జోగులాంబ గద్వాల జోన్ నుండి చార్మినార్ జోన్ లోకి మార్పు చేయడం జరిగింది. జిల్లా ప్రజల కోరిక తీరింది...

**నిరుద్యోగులను ప్రోత్సహించడంలోః**

జోన్ మార్పిడితో జిల్లాలో మొదటి సారిగా అత్యధిక ప్రయోజనం ఎస్‌ఐ నియామకాలలో జరిగింది. మున్నెన్నడూ లేని విధంగా ఏకంగా 49 మంది జిల్లా అభ్యర్థులు ఎస్‌ఐ లు గా ఎంపిక కావడం సంతోశాన్ని ఇచ్చింది. వీరందరిని విడిఎఫ్ అద్వర్యంలో జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ ల చేతుల మీదుగా ఘనంగా సన్మానింప జేశారు. ఆ తరువాత జిల్లా నుండి సివిల్ సర్వీసెస్ కు ఎంపికైన పెద్దేముల్ మండలం గొట్లపల్లి యువకుడిని కూడా విడిడిఎఫ్ ప్రతినిధులు శ్రీనివాస్, శుభప్రద్ పటేల్‌ల నేతృ త్వంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ససన్మానింప జేయడం జరిగింది



జిల్లా కలెక్టరెట్ భవన ప్రారంభోత్సవానికి వచ్చిన అప్పటి ముఖ్యమంత్రి కె సిఆర్‌కు జిల్లా సమస్యలపై వినతిపత్రం ఇవ్వడానికి వెళ్తు



2023 సెప్టెంబర్,2న ఎస్ఐగా ఎంపికైన జిల్లా అభ్యర్థులకు సన్మానం సందర్భంలో